www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -122 ఆదివారం16 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# భారత్ అభివృద్ధికి ‘సప్తధార’

ఢిల్లీ ఆగస్టు 15(ప్రజావినికిడి):
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైన ఏడు రంగాలను ‘శక్తి సప్తధార’గా అభివర్ణించారు. దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఈ ఏడు శక్తులను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ.. తయారీ రంగం, రైతులు, సాంకేతికత, గతిశక్తి, రక్షణశక్తి, హరిత ఇంధనం, సాఫ్ట్ పవర్‌ను భారత్ బలాలుగా పేర్కొన్నారు. ఈ రంగాల్లో వేగంగా ముందుకు సాగితే దేశ వృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని చెప్పారు.

మిగతా 2లో.

**80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ**
- తయారీ రంగాన్ని ప్రపంచ సరఫరా కేంద్రంగా మార్చాలని పిలుపు
- రైతుల ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లకు తీసుకెళ్లాలని సూచన
- సాంకేతికత, 6జీ రంగాల్లో భారత్ ముందుండాలని ఆకాంక్ష
- రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలతో దేశంలో గతిశక్తికి ఊతమివ్వాలని వెల్లడి
- ఆత్మనిర్భర్ రక్షణ, డ్రోన్ సాంకేతికతపై దృష్టి పెట్టాలని సూచన



# స్త్రీశక్తికి ఏడాది పూర్తి..

**ఏపీలో రోజు 24 లక్షల మంది మహిళల ఉచిత ప్రయాణం**
**మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు**



అమరావతిఆగస్టు 15 (ప్రజావినికిడి):
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ‘స్త్రీ శక్తి’ ఉచిత బస్ ప్రయాణ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని ప్రభుత్వం వెల్లడించింది.

మిగతా 2లో.

# కళ్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్‌కుట్ర

- ప్రభుత్వ అవినీతిని బట్టబయలు చేస్తున్న సొంత పార్టీ ఎమ్మెల్యేలు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా
- తెలంగాణను ఏఐసీసీకి ఏటీఎంగా మార్చిన రేవంత్ సర్కారు
- కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ఆగస్టు 15(ప్రజావినికిడి):
రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రతిపక్షాలు మాత్రమే చెప్పడం లేదనీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన సొంత పార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధే ప్రభుత్వ పెద్దలపై అవినీతిని బట్టబయలు చేసే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో పాలన ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైకోర్టు తీర్పు మాటున కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణను ఏఐసీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎంగా మార్చిందని ఆరోపించారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోడీ సైతం రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. అవినీతిపై మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో.

# దెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెట్టాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -గోల్కొండ కోటలో జాతీయ జెండావిష్కరణ**





- నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదు
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..రైతుల కండ్లల్లో ఆనందం చూస్తాం
- విద్యాసూచీలో రాష్ట్రాన్ని 18వ స్థానానికి చేర్చాం
- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్
- టీజీఐపాస్ ద్వారా 1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం

హైదరాబాద్ఆగస్టు 15 (ప్రజావినికిడి):
కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతీ నీటి బొట్టునూ సాధించి తీరుతామన్నారు. తుమ్మడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు

మిగతా 2లో.

# లోక్ భవన్‌లో ‘ఎట్ హోం‘..

- సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లో ‘ఎట్ హోం‘
- గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో తేనీటి విందు
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- పాల్గొన్న మంత్రులు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు



అమరావతి ఆగస్టు 15(ప్రజావినికిడి):
గవర్నర్, ముఖ్యమంత్రి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో ‘ఎట్ హోం‘ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులను గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు.

మిగతా 2లో.



# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

**అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి**
**స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి**

**ఖమ్మం,ఆగస్టు 15 (ప్రజావినికిడి):**తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల

మిగతా 2లో.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల గడువు ముగింపు

**16 నియోజకవర్గాల్లో మొత్తం 60,014 దరఖాస్తులు దాఖలు**



ఆగస్టు 15 ((ప్రజావినికిడి):
హైదరాబాద్ క్యూర్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసింది. ఈ నియోజకవర్గాల నుంచి మొత్తం 60,014 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఈ నెల 20వ తేదీ తర్వాత లాటరీ పద్ధతిలో ఇళ్లను

మిగతా 2లో.

# ఇక స్మార్ట్ రేషన్ కార్డులు

**సంగారెడ్డి లో ప్రారంభించిన సిఎం రేవంత్**
**ఫామ్‌హౌస్‌లో కాదు.. అసెంబ్లీలోకి రా.. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్**

సంగారెడ్డి ఆగస్టు 15(ప్రజావినికిడి):
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అన్యాయాలపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని అన్నారు. ఫామ్‌హౌస్‌లో ఉండి విమర్శలు చేయడం కాదని, ప్రజల ముందుకు వచ్చి మాట్లాడాలని అన్నారు. సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు.
గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి పండించారని రేవంత్ విమర్శించారు. ఇప్పుడు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతుంటే బీఆర్ఎస్ విమర్శలు

మిగతా 2లో.



# భారత్ అభివృద్ధికి 'సప్తధార'

**మొదటిపేజీ తరువాయి**

1. తయారీ రంగం: భారత్ భవిష్యత్ వృద్ధికి తయారీ రంగమే కీలకమని మోదీ అన్నారు. విడిభాగాలతో పాటు పూర్తి ఉత్పత్తులను దేశంలోనే తయారు చేయాలని సూచించారు. నాణ్యత, తక్కువ ఖర్చు, భారీ ఉత్పత్తితో ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్ కీలకంగా మారాలని పిలుపునిచ్చారు.
2. రైతులు: వ్యవసాయం, ఆహార శుద్ధి రంగాలకు మరింత ఊతమివ్వాలని ప్రధాని చెప్పారు. భారత రైతులకు ప్రపంచ మార్కెట్లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఎగుమతులను పెంచాలని సూచించారు. చిరుధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలను ప్రపంచ బ్రాండ్లుగా మార్చాలని అన్నారు.
3. సాంకేతికత: కొత్త సాంకేతికతలు, డేటా సెంటర్లు, రోబోటిక్స్‌లో భారత్ ప్రపంచ కేంద్రంగా ఎదగాలని మోదీ ఆకాంక్షించారు. యూపీఐతో భారత సామర్థ్యం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. దేశంలో తయారైన 6జీ సాంకేతికతను దేశవ్యాప్తంగా విస్తరించాలని సూచించారు.
4. గతిశక్తి: దేశంలో రవాణా, అనుసంధాన వ్యవస్థలను మరింత వేగవంతం చేయాలని మోదీ అన్నారు. కొత్త రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మెరుగైన మౌలిక వసతులతో వ్యాపారాలకు మరింత ఊతం లభిస్తుందని చెప్పారు.
5. రక్షణశక్తి: రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశంలోనే రక్షణ పరికరాల తయారీని పెంచాలని సూచించారు. డ్రోన్లు, డ్రోన్ నిరోధక సాంకేతికతలపై పెట్టుబడులు పెంచాలని అన్నారు.
6. హరిత ఇంధనం: హరిత ఇంధన రంగాన్ని భారత్ అభివృద్ధికి కీలక శక్తిగా మోదీ పేర్కొన్నారు. ఈ రంగంలో కొత్త ఆవిష్కరణలకు పెద్దపీట వేయాలని సూచించారు. భవిష్యత్ ఇంధన అవసరాలను తీర్చేందుకు హరిత ఇంధనంపై దృష్టి పెట్టాలని అన్నారు.
7. సాఫ్ట్ పవర్: యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్ భారత్ సాఫ్ట్ పవర్‌ను పెంచుతాయని మోదీ చెప్పారు. సృజనాత్మక రంగాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. పర్యాటక రంగంలోనూ భారత్‌కు ఉన్న అవకాశాలను మరింతగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇక స్మార్ట్ రేషన్ కార్డులు

**మొదటిపేజీ తరువాయి**




చేస్తోందన్నారు. రైతుల సంక్షేమంపై నిజమైన చర్చకు సిద్ధమైతే అసెంబ్లీ వేదికగా మాట్లాడుకుందామని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని రేవంత్ అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసులాంటివని వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలు వస్తాయని గతంలో బీఆర్ఎస్ ప్రచారం చేసిందని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని రేవంత్ చెప్పారు. రైతు భరోసా పథకం కింద 32 నెలల్లో రూ.36 వేల కోట్లు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం దేశంలో తక్కువ అప్పులు ఉన్న రైతులు తెలంగాణలోనే ఉన్నారని అన్నారు. బీజేపీ నేతలు ఆ నివేదికలు చదివితే నిజాలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు. స్మార్ట్ రేషన్ కార్డులు కేవలం ప్లాస్టిక్ కార్డులు కావని, పేదల ఆత్మగౌరవానికి గుర్తని రేవంత్ చెప్పారు. ఆకలి తీర్చే భరోసానే ఈ కార్డుల ఉద్దేశమని అన్నారు. పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు.

# లోక్ భవన్‌లో 'ఎట్ హోం'..

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా గవర్నర్, ముఖ్యమంత్రి ఇరువురూ ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గవర్నర్ దంపతులు ఆహ్వానితులకు తేనీటి విందు ఇచ్చారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సైనిక అధికారులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖుల రాకతో లోక్ భవన్ ప్రాంగణం పండుగ వాతావరణంలో సందడిగా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది.

అనారోగ్యం కారణంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కాకినాడలో ఇవాళ స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ లో పాల్గొన్న అనంతరం పవన్ తీవ్ర జ్వరంతో బాధపడుతుండడంతో, ఆయన ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొనడంలేదని జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. రాజమండ్రిలో వైద్య పరీక్షల అనంతరం పవన్ కల్యాణ్ హైదరాబాద్ వెళ్లిపోయారు.

# స్త్రీశక్తికి ఏడాది పూర్తి..

**మొదటిపేజీ తరువాయి**

పథకం తొలి వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ (ఆగస్టు 15) ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, లబ్ధిదారులైన మహిళలతో ముచ్చటించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ఆర్టీసీ బస్సు ఎక్కి, అందులో ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడారు. పథకం అమలు తీరుపై వారి నుంచి నేరుగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి కుటుంబాలు, జీవనోపాధి, ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు.

ఎన్డీయే ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీలలో భాగంగా 2025 ఆగస్టు 15న ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ప్రయాణ సమయంలో ఏపీకి చెందినవారని ధ్రువీకరించే గుర్తింపు కార్డు చూపించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఎంత దూరమైనా, ఎన్నిసార్లైనా ప్రయాణించేందుకు ఎలాంటి పరిమితి లేదు. ప్రధాన పండుగల సమయంలో దేవాలయాలకు నడిపే ప్రత్యేక బస్సులకు కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపజేశారు. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 87 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి. పథకానికి ముందు రోజుకు సగటున 9.47 లక్షలుగా ఉన్న మహిళా ప్రయాణికుల సంఖ్య, ఇప్పుడు 24 లక్షలకు చేరింది. దీంతో ఆర్టీసీ మొత్తం ప్రయాణికుల్లో మహిళల వాటా 40 శాతం నుంచి 62 శాతానికి పెరిగింది. ఈ పథకం వర్తించే బస్సుల్లో ఆక్యుపెన్సీ రేటు 93 శాతానికి చేరుకోవడం విశేషం. ఏపీఎస్‌ఆర్టీసీకి చెందిన 9,978 బస్సుల్లో దాదాపు 7,631 బస్సుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది.

ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం రోజుకు రూ.8.53 కోట్ల సబ్సిడీని భరిస్తున్నట్లు తెలిపింది. మొదటి ఏడాదిలో మొత్తం ఖర్చు రూ.3,095 కోట్లుగా నమోదైంది. 2026-27 బడ్జెట్‌లో కూడా ఈ పథకం కొనసాగింపు కోసం రూ.1,420 కోట్లు కేటాయించారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల గడువు ముగింపు

**మొదటిపేజీ తరువాయి**

కేటాయించనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ పి.వి. గౌతం తెలిపారు.

మరోవైపు, నగరంలోని మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం రేపటి నుంచి కొత్తగా దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎల్బీనగర్, గోషామహల్, ముషీరాబాద్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల ప్రజలు సెప్టెంబర్ 3వ తేదీ వరకు 'మీ సేవ' కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. ఈ నియోజకవర్గాల లబ్ధిదారుల కోసం నిర్మించనున్న ఇళ్ల ప్రాంతాలను కూడా అధికారులు ఖరారు చేశారు. ఎల్బీనగర్ వాసులకు ఆమన్ గల్‌లో, గోషామహల్, ముషీరాబాద్ వాసులకు జమిస్తాన్‌పూర్‌లో, చాంద్రాయణగుట్ట నియోజకవర్గ పరిధిలోని వారికి బండ్లగూడలో ఇళ్లను కేటాయించనున్నారు.

# దెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెట్టాం

**మొదటిపేజీ తరువాయి**

సాగునీరు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతుల కండ్లల్లో ఆనందం చూస్తామని వ్యాఖ్యానించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రిడ రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తమ 32 నెలల పరిపాలనలోసాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలు, వాటి ఫలితాలను ఆయన సోదాహరణంగా ఏకరువు పెట్టారు. 2025-26లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,932 (దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం అధికం)గా ఉండటాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలమని ఆయన అభివర్ణించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు 1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. వరి సాగు, విస్తీర్ణంలో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందంటూ హర్షం వ్యక్తం చేశారు. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు చెప్పారు.

**విద్యాసూచీలో 18వ స్థానం**

విద్యారంగంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు స్పష్టమైన ఫలితాలనిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో వందకుపైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణమే లక్ష్యమని చెప్పారు. వీటిలో ఇప్పటికే 105 స్కూళ్లను మంజూరు చేశామనీ, 84 బడులకు అనుమతులిచ్చామని వివరించారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామనీ, డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 212 శాతం పెంచామని గుర్తు చేశారు. దాదాపు 22 లక్షల మంది పిల్లలకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. జూనియర్ కాలేజీల్లో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నట్టు వివరించారు. 11 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయిబర్స్ మెంట్ ను వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేసే విధానాన్ని అమల్లోకి తెచ్చామని చెప్పారు.

**ఆ మాణిక్యాల కోసం సీఎం కప్**

గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే క్రీడా విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీతోపాటు గచ్చిబౌలిలో స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేశామని అన్నారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ను నిర్వహించినట్టు వివరించారు. త్వరలో తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -2026'ను నిర్వహించబోతున్నట్టు సీఎం ప్రకటించారు. యువతకు విద్యతో పాటు నైపుణ్య కోర్సుల్లో శిక్షణను అందిస్తూ ఉద్యోగవకాశాలను పెంచామని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశామనీ, టీజీపీఎస్సీ ద్వారా 456, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 7,435 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు. నోటిఫికేషన్లు ఇచ్చే బాధ్యత తమదనీ, చదువుకుని ఉద్యోగాలు దక్కించుకోవాల్సిన బాధ్యత యువతదని సూచించారు. ఇతర వ్యాపకాల వైపు మళ్లకుండా పరీక్షలకు సిద్ధపడాలని విద్యార్థులను కోరారు.

**వెల్లువలా పెట్టుబడులు**

టీజీఐపాస్ ద్వారా ఇప్పటికే రూ.1.29 లక్షల పెట్టుబడులు సాధించామనీ, వీటితో 78 వేలకు పైగా ఉద్యోగవకాశాలు రాబోతున్నాయని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరినట్టు చెప్పారు. 2025-26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయనీ, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12.14 లక్షలకు పెరిగాయని తెలిపారు. హైదరాబాద్ లో ఇప్పటికే 355కు పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు ఉన్నాయనీ, 2026లో కొత్తగా 40 సెంటర్లు వచ్చాయని తెలిపారు. దీంతో రాష్ట్రం పెట్టుబడులకు చిరునామాగా మారుతున్నదని సీఎం హర్షం వ్యక్తం చేశారు.

**2034 నాటికి కోటి మంది మహిళలు కోటీశ్వరులు**

2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలు, ఆర్థిక సాయాల కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలను అందించామన్నారు. వడ్డీ లేని రుణాల కింద రూ.1,900 కోట్ల రాయితీని విడుదల చేసినట్టు తెలిపారు. మహిళలను పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మార్చామన్నారు.

**సామాజిక భద్రతకు పెద్దపీట**

తమ ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. రెండో దశలో 2.50 లక్షల కొత్త ఇండ్ల మంజూరుతోపాటు క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన వారికి కొత్తగా ఫించన్లకు మంజూరు హామీనిచ్చారు. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లును ఆమోదించామని, మొత్తం వ్యయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి 12.4 శాతం కేటాయించామని తెలిపారు.

కనీస వేతనాల సవరణ

పన్నెండేండ్ల నుంచి పెండింగ్ లో ఉన్న కనీస వేతనాలను తమ ప్రభుత్వం సవరించిందని సీఎం వివరించారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం చట్టం తెచ్చామనీ, అదే విధంగా సినీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వయస్సు మళ్లిన తల్లిదండ్రుల విషయంలో ఉద్యోగులైన పిల్లల బాధ్యతను గుర్తుచేసేలా చట్టం చేశామని అన్నారు. రోహిత్ వేముల చట్టానికి రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు.

**టీజీ సేఫ్ తో కల్తీ నియంత్రణ**

డ్రగ్స్ ముప్పుతో పాటు ఆహారకల్తీని పూర్తిగా నియంత్రించేందుకు టీజీసేఫ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. కల్తీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు ఉస్మానియా ఆస్పత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, మూడు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు నూతన భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఎనిమిది మెడికల్ కాలేజీలకు కొత్త భవనాలను నిర్మించేందుకు నిర్ణయించామని వివరించారు. సీఎం సహాయనిధి కింద నిరుపేద రోగులకు రూ.2,526 కోట్లు అందించినట్టు తెలిపారు.

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో సహా ఉద్యోగులందరికి ప్రతీ నెలా మొదటి తేదీన జీతాలు అందేలా చర్యలు తీసుకున్నామని సీఎం గుర్తు చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను ప్రాధాన్యతా క్రమంలో చెల్లిస్తున్నామనీ, ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రూ.6 వేల కోట్లను విడుదల చేశామని తెలిపారు.

డిజిటల్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పారదర్శకమైన పాలన అందించడంలో భాగంగా త్వరలోనే ఆన్ లైన్ ప్రజావాణి పోర్టల్ ను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా 360 కిలోమీటర్ల ట్రిబుల్ ఆర్ నిర్మాణంతో పాటు 6,092 కిలోమీటర్ల హ్యామ్, రేడియల్ రోడ్లు, హైదరాబాద్ మెట్రో రెండో దశను ముందుకు తీసుకెళ్తున్నట్టు తెలిపారు. మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణతోపాటు ఆదిలాబాద్ జాయింట్ యూజ్ ఎయిర్ ఫీల్డ్‌ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రోడ్, రైల్, విమాన, లాజిస్టిక్స్ కనెక్టివిటీ విస్తరించే దిశగా ముందుకెళ్తున్నట్టు తెలిపారు.

# కళ్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్‌కుట్ర

ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో లేదా రాజకీయ వేదికలపై అవినీతి ఆరోపణలు చేయడం వల్ల ప్రజలకు ప్రయోజనం లేదన్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే కేంద్ర దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గతంలో ఈడీ దాడులు నిర్వహించిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారో, విచారణ ఎక్కడికి చేరిందో ప్రజలకు స్పష్టత లేదన్నారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ.ఐదు లక్షలు లేదా రూ.ఆరు లక్షల సాయం పొందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వందలాది నిబంధనలు, షరతులు విధిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచే వస్తున్నాయని అన్నారు. సామాన్యుడి అవసరాలను పట్టించుకోకుండా, అధికారంలో ఉన్నవారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రజా పాలన కాదన్నారు.

రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపదేపదే చెప్తున్నారనీ, ఆయన పనిచేస్తున్నది రాష్ట్రం కోసం కాదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుడికి భూములు, కాంట్రాక్టులు, నిధులు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎనుముల తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులకుభూములు ఎలా సమకూర్చాలి, వారికి ఎలా సంపద దోచిపెట్టాలి, కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులకు ఎలా ప్రయోజనాలు కల్పించాలి అన్నదానిపైనే సీఎం దృష్టి ఉందన్నారు. ఎవరి ప్రయోజనాలు కాపాడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో అవినీతి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, యువత హక్కులు వంటి అన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను సమీక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, గతంలో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించాలనీ, అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, కుటుంబ ప్రయోజనాలకు పాలనను పరిమితం చేస్తే ప్రజలు తగిన సమయంలో సమాధానం చెప్తారని కేటీఆర్ హెచ్చరించారు.

కళ్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కల్యాణలక్ష్మి అంశంలో హైకోర్టు తీర్పు వెలువడిందని అన్నారు. లక్షలాది మంది ఆడబిడ్డల జీవితాలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన ఆ పథకంపై స్పందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం లేకుండా పోయిందా?అని ప్రశ్నించారు.

ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అదనంగా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కల్యాణలక్ష్మి పథకాన్నే నిర్వీర్యం చేసే పరిస్థితికి తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

**మొదటిపేజీ తరువాయి**

జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. ఞాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం. పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా,




ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులకు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## సగర సంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ సగర సంగం ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీ నందు సగర సంఘ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.

## ఎల్బీనగర్ నియోజకవర్గం లో పలు డివిజన్ లలో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో మాజీ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు,మహిళలు,విద్యార్థులు మరియు కాలనీవాసులచే కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి నియోజకప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 3శ్రీరామ్ నగర్ సోమనాథ్ క్షేత్రం వైదేహి నగర్ దుర్గా పోచమ్మ ఆటో యూనియన్ సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ ఎన్జీవోస్ కాలనీ హనుమాన్ దేవాలయంపద్మావతి కాలనీ మైల్ స్టోన్ విల్లాస్ వీరాంజనేయ కాలనీలలో జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని,కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారుడివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు,డివిజన్ ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు సురేష్ కుమార్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భార్గవ్ తేజ నాయకులు ప్రభాకర్ యాదవ్,చిన్న యాదవ్,కౌశిక్ మహర్షి,శంకర్, దిలీప్ గౌడ్, వినీల్,భాను, సందీప్, దుర్గాప్రసాద్, ఠాగూర్,మనోజ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేత



**నాంపల్లి,(ప్రజా వినికిడి):**



హైదరాబాద్ నాంపల్లిలోని ఉప సంచాలకులు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ హైదరాబాద్ కార్యాలయంలో గత కొన్ని ఏండ్ల నుండి నిర్విరామంగా పని చేస్తున్న ఎస్.ఏ.చంద్రబాబు (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్), కే.ఎవెంజిలీన (జూనియర్ అసిస్టెంట్), సురుగు పార్వతమ్మ, (ఆఫీస్ సబార్డినేట్) తమ విధులను తూచ తప్పకుండా సక్రమంగా నిర్వహిస్తున్నందు వల్ల 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించి వీరికి హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రభుత్వం తాను ఆఫీసుకు చేసిన పనులను గుర్తించి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు సహకరించిన డిప్యూటీ డైరెక్టర్ యూ.ప్రవీన్ కుమార్,ఆఫీస్ అధికారులకు, తోటి సహచర బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రేషన్ కార్డు పై రాష్ట్ర అధికారిక ముద్ర మాత్రమే ఉండాలని డిమాండ్..

### ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

### తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు లో పాల్గొన్న: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

### మాజీ కార్పొరేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,లీగల్ సెల్ ప్రతినిధులు కళ్యాణ్ రావు,సదానంద్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, రేషన్ కార్డు అనేది పేద ప్రజల హక్కు అని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని ఒక రాజకీయ ప్రచార సాధనంగా మార్చుకుందని,కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు ముద్రించడం కోసమే స్మార్ట్ రేషన్ కార్డుల డ్రామా అని ఇది కేవలం రాజకీయ ప్రచారం కోసం వారు ఆడుతున్న స్మార్ట్ డ్రామా అని విమర్శించారు.

ప్రభుత్వ నిధులను,ప్రజలు కట్టిన పన్నుల డబ్బును అధికార పార్టీ తమ సొంత పబ్లిసిటీ కోసం వాడుకుంటోందనిఇది పూర్తిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అని,ఇలాగే ప్రజలు మేధావులు స్పందించకపోతే వారు ప్రచారం కొరకు రేషన్ కార్డుల పైనే కాకుండా ఆధార్, పాన్ కార్డులపై కూడా వారి ఫోటోలు వేయించుకునేలా ఉన్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు.

కార్డులపై ఏ రాజకీయ నాయకుడి ఫోటో లేకుండా కేవలం ప్రభుత్వ అధికారిక ముద్ర మాత్రమే ఉండాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



### జెండా ఎగురవేసిన కేటీఆర్

### మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ భవన్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఆయన స్మరించుకున్నారుఅలాగే తెలంగాణ భవన్ లోని సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి,రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు మెహమూద్ అలీ,నిరంజన్ రెడ్డి,ఎర్రబెల్లి దయాకర్ రావు,సత్యవతి రాథోడ్,పొన్నాల లక్ష్మయ్య,ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,బుచ్చిగూడ వెంకట్ రెడ్డి



తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వంగా కలుసుకొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దూసకల్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జెండా ఎకగవేసిన గ్రామ సర్పంచ్ జ్యోతిర్మయి

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫరూక్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ జ్యోతిర్మయి జాతీయ జెండాను ఎగురవేసి జనగణ మన శ్లోకం తో జెండాకు వందనం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు,ప్రజలు, పంచాయతీ కార్యదర్శి, ఆశావర్కర్,వి వో ఏ లు,ప్రజా ప్రతినిధులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.అనంతరం విద్యార్థులు, గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశభక్తి,జాతీయ ఐక్యతను చాటుతూ దూసకల్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.






ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# దూసకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

## జెండాఎగురవేసిన ప్రధాన ఉపాధ్యాయురాలు

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
దూసకల్ ప్రాథమిక పాఠశాలలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ,ప్రధానోపాధ్యాయురాలు జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, కష్టపడి చదువుకొని మంచి లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు.



తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలని, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని,దేశంపై ప్రేమ, బాధ్యత,ఐక్యత భావాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకున్నప్పుడు మన దేశ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని,ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు అన్నారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు

# యువసేన యూత్ ఆధ్వర్యం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
దూసకల్ గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో యూత్ సభ్యులు విద్యార్థులు ఉపాధ్యాయులు వార్డ్ సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు పాజప్రతినిధులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అర్షద్ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని పాడారు అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి,ఐక్యత, క్రమశిక్షణ విలువలను విద్యార్థులకు వివరించారు. యువసేన యూత్ ఆధ్వర్యంలో ఆవరణలో పండుగ వాతావరణం కొనసాగింది

# ఘనంగా టీఎన్జీవోస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నాంపల్లి,(ప్రజావినికిడి):**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్షులు ఎస్. విక్రమ్ కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిస్వార్థ త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నాం. యువత దేశభక్తి భావాలను పెంపొందించుకోవడమే కాకుండా, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి. బాధ్యతాయుతమైన ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ దేశ సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని సందేశానిచ్చారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బొలిగడ్డ శంకర్, ప్రచార కార్యదర్శి వైదిక్ శ్రేష్ట, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ప్రతినిధి ఆర్. కృష్ణ,ఆఫీస్ పీఆర్ఓ మహమ్మద్ వాహెద్ తో పాటు వివిధ యూనిట్ల ప్రతినిధులు, ప్రాథమిక సభ్యులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..





**నాగోల్,(ప్రజావినికిడి):**నాగోల్ పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఓ మహమ్మద్ మక్బూల్ జానీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారుఈ కార్యక్రమంలో ఎస్ఐలు శివ, నాగప్రసాద్, రమేష్,దశరథ్, సూర్యనాయక్, ఉమా,మమత, ఏఎస్ఐ జంగయ్యతో పాటు పోలీసు సిబ్బంది,స్థానిక ప్రముఖులు అనంతుల రాజారెడ్డి, సీతారాములు పల్లె, బి.దనంజయ్ గౌడ్,ఈంద్రాల రమేష్ గౌడ్,బి. కుమార్ గౌడ్, చెరుకు ప్రవీణ్ గౌడ్,మధు, సాయి,నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు



# 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**చైతన్యపురి, ఆగస్టు,15(ప్రజావినికిడి):**
80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి ఫణిగిరి కాలనీలో,అలాగే ఆదర్శ ఫౌండేషన్ అనాధ పిల్లల సమక్షంలో మరియు న్యూ ఇందిరా నగర్ కాలనీలల్లో జెండావిష్కరణ చేసిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో శ్రవణ్,నరేష్, టింకు,గణేష్, నాగరాజు, హరీష్,ప్రదీప్, ఫాతిమా, ఉపేందర్,రాజు,కృష్ణ,శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ జెండా..మన ఆత్మగౌరవ ప్రతీక..

## సుభాష్‌నగర్ ఆటోస్టాండ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** జాతీయ జెండా మన ఆత్మగౌరవానికి ప్రతీక అని సుభాష్‌నగర్ ఆటోస్టాండ్ అసోసియేషన్ అడ్వైజర్, సామాజిక కార్యకర్త మున్నంగి కిరణ్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ డివిజన్ లోశనివారం ఆటోస్టాండ్ వద్ద నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అసోసియేషన్ స్థానిక ప్రతినిధులతో కలిసి ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ అన్నారు. మన జాతీయ జెండాకు రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమన్నారు.మువ్వన్నెల పతాకంలోని కాషాయం త్యాగానికి, తెలుపు సత్యం, శాంతికి, ఆకుపచ్చ ప్రకృతి, అభివృద్ధికి ప్రతీకలని వివరించారు. మధ్యలోని అశోకచక్రం ధర్మానికి, నిరంతర గమనానికి చిహ్నంగా నిలుస్తుందన్నారుమన త్రివర్ణ పతాకాన్ని చూసినప్పుడు దేశ ప్రజలందరికీ కలిగే గర్వం కేవలం భావోద్వేగానికే పరిమితం కాకుండా..దేశం పట్ల బాధ్యతగా మారాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ జాతీయ సమైక్యతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌నగర్ ఆటోస్టాండ్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## పట్టణంలోని 9వ వార్డులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కౌన్సిలర్ అశోక్ కుమార్..

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న:బిజెపి రాష్ట్ర నాయకులు

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని శనివారం 15 ఆగస్టు న రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మునిసిపాలిటీ 9వ వార్డ్ విజయనగర్ కాలనీలో మువ్వన్నెల జెండాను వార్డు కౌన్సిలర్ ప్యాట అశోక్ కుమార్ ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తో




పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొని ఘనంగానిర్వహించారు.80 వసంతాల మన స్వాతంత్ర భారతం,ఎందరో వీరుల త్యాగఫలం..రెపరెపలాడె మువ్వన్నెల జెండా భారత జాతి గర్వించే మూడు రంగుల జెండా..కాషాయం రంగు ఎందరో వీరుల త్యాగనికీ గుర్తు,తెలుపు రంగు మన మనసులో శాంతి భావాన్నీ కలిగించుటకు గుర్తు,ఆకుపచ్చ రంగు పాడి పంటల సంవృద్ధికి,అశోక చక్రం గుర్తు ధర్మపాలనకు, సంస్కృతి సంప్రదాయాలకు శోభాయమానం,మన దేశం అహింస పథమే మన మార్గమని చాటి చెప్పిన ఎందరో మహానుభావులుఅందరికీ వందనములు అని నినదించారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఆబ్కారీ భవన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర వేడుకలు..



**నాంపల్లి,(ప్రజావినికిడి):** ఆబ్కారీ భవన్ అవరణలో శనివారం 80వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ జాతీయ పతాకాన్ని ఎగర వేశారు. ఆయన వెంట ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ ఉన్నారు. ఆబ్కారీ భవన్ అవరణలో ఏర్పాటు చేసిన పతాకావిష్కరణ కార్యక్రమంలో కమిషనర్‌కు పోలీసులు గౌవర వందనలు చేశారు. అనంతరం వందేమాతర గీతాన్ని అలపించారు.జాతీయ జెండాను కమిషనర్ ఎగరవేశారు. జాతీఈయ గీతాన్ని అలపించి జాతీయ పతానికి అందరు గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్‌తో ఖురేషితో పాటు జాయింట్ కమిషనర్ ఆంజన్‌రావు, హైదరాబాద్, సైబారాబాద్ డిప్యూటి కమిషనర్లు ఏ శ్రీనివాసరెడ్డి,జే. హరికిషన్, అడిషనల్ ఎస్పీ వేంకటేశ్వర బాబు,ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్లు,ఈఎస్‌లు,టీబీసీఎల్ ఉద్యోగులు పాల్గోన్నారు.

# హనుమాన్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..






**నాగోల్,(ప్రజావినికిడి):**
నాగోల్ డివిజన్ లోని జైపూరి కాలనీ హనుమాన్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోహనుమాన్ నగర్ కాలనీ 3/A లోఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.. కాలనీ అధ్యక్షుడు సాయి యాదవ్‌జాతీయ జెండాను ఆవిష్కరించిన నాగోల్ సబ్ ఇన్స్పెక్టర్స్ బి.ఉమా,బి.మమతహనుమాన్ నగర్ కాలనీ 3/ఏ లో80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగోల్ సబ్ ఇన్స్పెక్టర్స్ బి.ఉమా,బి.మమతముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులుసాయి యాదవ్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎంతోమంది మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.వారి పోరాటం, త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం,దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడంతో పాటు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సాయి యాదవ్ పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేలా విద్య, ఉపాధి, సామాజిక సేవ రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మహిళలు
యువత పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.





## హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ,జైరామ్ నగర్ లో

# ఘనంగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**జాతీయ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు..**



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ మరియు జయరాం నగర్ కాలనీలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశానికి స్వాతంత్రం సాధించేందుకు ఎందరో మహనీయులు స్వాతంత్ర సమరయోధులు తమ జీవితాలను ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.దేశ స్వాతంత్రాన్ని సాధించడం ఎంత గొప్ప విషయమో దాన్ని కాపాడుకోవడం కూడా అంతే బాధ్యతతో కూడుకున్నదని ఆయన అన్నారు. కులమత ప్రాంత భేదాలను అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా అన్నదమ్ముల కలిసి జీవిస్తూ దేశ సమగ్ర సమైక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. యువత దేశ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తూ స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ,ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నిర్వర్తించినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని కుంట సిద్ధిరాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను త్యాగాలను స్మరించుకోవడంతోపాటు స్ఫూర్తితో సమసమాజఆభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర దినోత్సవం లో భాగంగా హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో ఉచిత డెంటల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యనిర్వహణ అధ్యక్షులు మల్లేశం,ప్రధాన కార్యదర్శి తోకల నగేష్ రెడ్డి ఆర్థిక కార్యదర్శి చింతనూరి రాజు ఆలయ కమిటీ చైర్మన్ టి. రాజేశ్వర్ ఉపాధ్యక్షుడు రాములు శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి జీవన్ దాస్ ఆర్గనైజేషన్ కార్యదర్శి



సిహెచ్ రవీందర్ రెడ్డి, మరియు ఆంజనేయులు మిత్ర బృందం, బచ్చు జ్ఞానేశ్వర్ పోగు సన్మాననేత రాజేశ్వర్ సిహెచ్. రాజు,సృజన్, రవీందర్ రెడ్డి, దిడ్డి రాములు, శివశంకర్ బ్రహ్మయ్య, కార్యవర్గ సభ్యులు కాలనీ పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు





**ఎల్బీనగర్,ఆగస్ట్ 15,(ప్రజావినికిడి):**
తెలంగాణ ఉద్యమ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 41 వ జన్మదినం సందర్భంగా అఖిలభారత విశ్వకర్మ మహా సభ అధ్యక్షుడు కౌలే జగన్నాధం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో శ్రీకాంతచారి విగ్రహానికి విశ్వబ్రాహ్మణ నాయకులు జబర్దస్త్ పని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కౌలే జగన్నాథం మాట్లాడుతూ, రాష్ట్రం ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని కౌలే జగన్నాథం అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన శ్రీకాంతాచారిని గుర్తించకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను గుర్తించవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. విశ్వ బ్రాహ్మణ సమస్యల గురించి ఎన్నో సార్లు వేడుకున్నా ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వం శ్రీకాంతాచారి జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంకోజు లింగా చారి,కోశాధికారి అవాంఛ మురలీధర్ చారి, 33 జిల్లాల కన్వీనర్ లక్ష్మణ చారి,అధికార ప్రతినిధి శ్రావణి,మహిళా కార్యదర్శి ఇందిరా ఈసీ మెంబర్ లోకనాధం తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ పట్టణంలోని టిడిపి ఆఫీసు ఆవరణలో

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పాల్గొన్నటిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు..**





**మహబూబ్ నగర్,(ప్రజావినికిడి):**
భారతదేశం 80వ స్వాతంత్ర్య సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని అన్ని కులాలు, మతాలు,వర్గాల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని గుర్తుచేసుకుంటూ,దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

దేశాభివృద్ధికి ప్రేమ, సౌభ్రాతృత్వం, వివేకం,సహనం, పరోపకారం,త్యాగం వంటి విలువలను అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలోని సహజ వనరులు అందరికీ సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలని, స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ సీలింగ్ భూములు, భూదాన్ భూములను పంపిణీ చేయాలని కోరారు.పూర్వీకులు నిర్మించిన చెరువులు,కుంటలు, పాఠశాలలు,ఇతర ప్రజా వనరులను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సహజ వనరుల్లో కీలకమైన గుట్టలు, కొండలను కాపాడుకోవాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమం,ప్రకృతి పరిరక్షణ,గ్రామీణాభివృద్ధి,విద్య,మహిళాసాధికారత,అంటరానితనం నిర్మూలన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. జన్మభూమి ప్రజల వద్దకు పాలన వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు పాలనను చేరువ చేసే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు.తెలంగాణలో టిడిపి పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ సభ్యత్వం కలిగి ఉండి ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో 515 మందికి రూ.10,14,960 ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థాపించిన ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా,శ్రీమతి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ విద్యార్థులకు చేయూత అందించడం జరిగిందన్నారు. 560 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత విద్య అందించడం గర్వించదగిన విషయమని పేర్కొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ నియోజకవర్గ ఏరియా ఆసుపత్రికి రూ.50 లక్షలతో ఆక్సిజన్ ప్లాంట్ సమకూర్చినట్లు తెలిపారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలో శ్రీమతి భువనేశ్వరి ఆధ్వర్యంలో 23-01-2017న పాడి పశువుల కొనుగోలుకు 179 మందికి రూ.78 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు.అదేవిధంగా నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో 165 పశువులకు చికిత్స,106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

తెలుగుదేశం పార్టీ సకల వర్గాల సంక్షేమం,సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం,సోదరభావం, సామాజిక న్యాయంతో దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులుతో పాటుగా ఆర్ బాలప్ప,బుజగౌని సాయన్న గౌడ్,శ్రీ వెంకటయ్య సాగర్,కేశవులు, మురళి,కిట్టు,చెన్నయ్య,యాకూబ్ సాబ్,శ్రీనివాస్ గౌడ్,మొదలగు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## బహదూర్ పల్లి 294 డివిజన్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నతెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్ పల్లి 294 డివిజన్ లోని.పోచంపల్లి,హిమ బోర్డ్స్ కాలనీ కాలనీ,మాధవరావుకాలనీ,ఇందిరానగర్,120, చంద్రశేఖర్ రావు కాలనీ, బహదూర్ పల్లి, రాములు నాయక్ తండ. ఇందిరమ్మ కాలనీ, గ్రీన్ హిల్స్ కాలనీ, వాంటెక్ కాలనీ కాలనీ,ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.దేశ ఐక్యత,సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, అలాగే యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఏఆర్.సాదుయాదవ్,కుమార్ యాదవ్, నరసింహారెడ్డి,డి. రాహుల్,ఏ.వేణు కుమార్, అమర్నాథ్ పటేల్, ప్రవీణ్ ముదిరాజ్,కాశీ విశ్వనాథ్ కాలనీ వాసులు, అధ్యక్షులు పాఠశాల సిబ్బంది, మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక కాలనీవాసులు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ఎల్బీనగర్,ఆగస్ట్ 15, (ప్రజావినికిడి):**ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు అందోజు శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ ఆచారి,రాష్ట్ర మను మయ సంఘం అధ్యక్షులు సుంకోదు కృష్ణమాచారి. రాష్ట్ర శిల్ప సంఘం అధ్యక్షులు శశీధర్ శిల్పి ఆచార్యులు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసచారి, అందోజు సత్యం చారి పెద్ద కొలిమి బ్రహ్మాచారి, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్బీనగర్ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు నాగోజు రామాచారి,గ్రేట్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు పర్వతం శ్రీనివాస్ చారి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొండోజు వేణుగోపాల్ చారి,కోశాధికారి బొల్లోజు నరసింహ చారి వెలకుర్తి చంద్ర శేఖర చారి కొడకంటి వెంకటాచారి లింకోజు యాదగిరి చారి, పగిడోజు వెంకటేశ్వర్ల చారి గుండుజు బ్రహ్మాచారి అందోజు దయానంద చారి శల్వావా చారి మహేశ్వరం నియోజకవర్గం రాపల్లి కృష్ణమాచారి ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రోజు మల్లాచారి హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు పసునూరు పాండురంగ చారి యోగానంద ఆచారి పోలోజు రమేష్ చారి చిన్నోజు వెంకటేశ్వర చారి సర్ నగర్ డివిజన్ అధ్యక్షులు నారోజు కొండల ఆచారి పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

# ఉత్సవాలను జయప్రదం చేయాలి

**రాష్ట్ర అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్**




**ఎల్బీనగర్,ఆగస్ట్ 15,(ప్రజావినికిడి):**
ఈ నెల 18 న ఎల్బీనగర్ లోని మహనీయుల కూడలిలో జరగబోయే 376 వ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.గత 15 సంవత్సరాల నుండి పాపన్న గౌడ్ జయంతి వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.వాడ వాడల పాపన్న జయంతి ఉత్సవాలను జరపాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పాపన్న చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించాలన్నారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కొత్త వెంకటేష్ గౌడ్,సందాయిపేట్ జాంగిర్ బాబు గౌడ్,కిషోర్ గౌడ్ చెన్నగొని,గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో ముఖ్యమంత్రి ఆదివాసీ చట్టాల పై పటిష్ట నిర్ణయం చెయ్యాలి

**ఆదివాసి నవనిర్మాణ సేనా జిల్లా అధ్యక్షుడు ఎట్టి.విద్యాసాగర్**



**వాజేడు, (ప్రజావినికిడి):**
ముఖ్యమంత్రి ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా మేడారం పర్యటనలో ఆదివాసి సంఘాలతో సమావేశం నిర్వహించి ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు వారికి జరుగుతున్న అన్యాయాలను ఆదివాసి సంఘాల ద్వారా తెలుసుకొని ఆదివాసీలకు భరోసా కల్పించాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలని,పీసా గ్రామ సభలు నిర్వహించాలని,మరియు జిఓ, నెంబర్.3 ని తిరిగి పునరుద్ధరించాలని లేకపోతే ఆదివాసి గుడాల్ని ఒక్కతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం

# ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవం

**వాజేడు, (ప్రజావినికిడి):**



వాజేడు మండల కేంద్రంలో శనివారం ఉదయం ఘనంగా 80వ స్వతంత్ర వేడుకలు జరిగాయి ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీ కార్యలల్లో సర్పంచులు జాతీయ జండా ఎగరవేచారు. ఈ సందర్భంగా గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్, బోదెబోయిన భరతకుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ప్రతీ పంచాయతీలో సర్పంచులు జండా ఎగరవేచారు కార్యక్రమంలో సెక్రటరీలు ఉప సర్పంచులు,మరియు వార్డ్ సభ్యులు గ్రామస్థులు మహిళలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహాదేవపురం డివిజన్‌లో సిఎంసినిధులతో
# సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మహాదేవపురం డివిజన్‌లోని ఆర్కె టౌన్‌షిప్ శిల్పా ఫైన్ వ్యాలీ కాలనీలలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సిఎంసి నిధుల నుంచి రూ. 1.40 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని అభివృద్ధి పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మహదేవ్‌పూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ళ సంజీవ్ రెడ్డి,మైసిగారి శ్రీనివాస్,టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర సంయుక్త కన్వీనర్ సమీర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేటి శ్రీనివాస్, కాలనీ ప్రతినిధులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపురం డివిజన్ లో ఘనంగా
# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**



80వస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహాదేవపురం డివిజన్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను, త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి,మైసిగారి శ్రీనివాస్, మహాదేవపురం కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ డివిజన్‌లో నూతన ఓం శ్రీ గురు హాస్పిటల్ ప్రారంభం..





**నాగోల్,(ప్రజావినికిడి):**శనివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓం శ్రీ గురు హాస్పిటల్‌ను నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం రవీందర్ రెడ్డి డా.జ్యోష్ణ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ప్రారంభమైన ఈ ఆసుపత్రి ద్వారా కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీతో పాటు నాగోల్ డివిజన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమైన విషయమని చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ, ఆరోగ్య సేవల్లో మంచి పేరు సంపాదించాలని హాస్పిటల్ యాజమాన్యానికి ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు శ్రీనివాసు, మాధవ రెడ్డి మహిపాల్ రెడ్డి,రామ్ రెడ్డి,వినోద్ రెడ్డి,బద్దం బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో తాండవిస్తున్న
# అవినీతి బాగోతం..

### పైసా లేనిదే ఫైలు కదలని వైనం.. - ప్రతి చిన్న పనికి ఆశ.. అంతకుమించిన కాలయాపన..

### పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టకపోతే.. ప్రజా పాలనకు ముప్పు తప్పదా..?

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**

ప్రజల చేత ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వంలో కొందరి అధికారుల ఇష్టారాజ్యంమితిమీరిపోతుంది. వారి అవినీతి బాగోతం రోజురోజుకు చర్చనీయాంశం అవుతుంది.ప్రతి చిన్న పనికి పైసా లేనిదే ఫైలు కదలని దుస్థితి నెలకొంది.పైసా ఇవ్వని పనులను వివిధ కారణాలతో కార్యాలయాల చుట్టూ తిప్పుతూ కాలయాపన చేస్తున్నారు.ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వారి దరికి తెచ్చుకుంటున్నారు. పారదర్శకంగా విధులు నిర్వర్తించాల్సిన అధికారులు రోజువారి,నెలవారీ టార్గెట్లను పెట్టుకుని ఒకరికి మించి ఒకరు పోటీ పడుతూ అక్రమ సంపాదనకు ఒడిగడుతున్నారన్న అపవాద నెలకొంది.అధికారులకు ఉన్న అధికారాలను అడ్డం పెట్టుకొని.. చట్టంలోని లొసగులను ఆసరాగా చేసుకుని వారు ఆడిందే ఆట..పాడిందే పాట అన్న చందంగా తయారయింది.!




**ప్రజల బాధ వర్ణనాతీతం..!**

నిస్వార్ధంగా విధులు నిర్వర్తించాల్సిన అధికారులు ప్రతి చిన్న పనికి పైసలు ఆశిస్తూ ఉండడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేక భావం ఏర్పడుతుంది. నెల నెల వేలల్లో,లక్షల్లో జీతాలు వస్తున్నప్పటికీ సామాన్యుల నుంచి డబ్బులు ఎందుకు ఆశిస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు అమాయక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో,మండల స్థాయిలో అధికారులను మొదలుకొని జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారుల వరకు ప్రతి పనిని కొందరు ఆర్థిక కోణంలోనే చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పైసలు ఇవ్వని వారి పనిని వారం,నెలలు, సంవత్సరాల తరబడి కూడా తిప్పుతున్నారని పలువురు వాపోతున్నారు.కొంతమంది అధికారులు పైరవీకారుల ద్వారా పనులు చక్కబెడుతున్నట్లు సమాచారం.! మరికొంతమంది మాత్రం అప్పటికప్పుడు పైసలు ఇచ్చిపనులు చేయించుకుంటున్నారని, వారి పని క్షణాల్లో జరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అవినీతి బాగోతాలపై ఇటీవల కాలంలో అధికార పార్టీకి చెందిన పలువురు సర్పంచులు, నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మరీ అధికారుల అవినీతిని ఎండగట్టిన విషయం పాఠకులకు విధితమే.

**ప్రజా ప్రభుత్వానికి పెను సవాల్..!?**

ఒకపక్క కాంగ్రెస్ సర్కార్ తమది ప్రజా ప్రభుత్వమని చెబుతున్నప్పటికీఆచరణలో ప్రజలకు అందనంత దూరాన ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా ప్రభుత్వమంటే అధికారుల ద్వారా ప్రజలకు పాలనలో, సేవలలో చేరువ కావాల్సి ఉంటుంది.! ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా న్యాయంగా నిజాయితీగా తమ బాధ్యతలను నెరవేర్చాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అన్ ఎడ్యుకేటెడ్,అమాయక ప్రజలను, రైతన్నలను ముప్పు తిప్పలు పెడుతున్నారన్న చర్చ "టాక్" ఆఫ్ ది టౌన్ గా మారిపోయింది.నిజాయితీగా ఇటు ప్రజలకు సేవలు అందించడంలోనూ.. అటు ప్రజా ప్రభుత్వానికి జవాబుదారి తనంగా ఉండడంలోనూ కొంతమంది అధికారులు విఫలమవుతున్నారన్న వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.! ఓట్ల రాజకీయాల కోసం ప్రభుత్వాలు కూడా అధికారుల వ్యవహార శైలిని చూసి చూడనట్లుగా లైట్ తీసుకుంటున్నాయన్న ఆరోపణలు ఊపొందుకుంటున్నాయి.అధికారులు తలుచుకుంటే ప్రభుత్వాలను కూలదోస్తాయన్న బహిరంగ హెచ్చరికలు కూడా ప్రజా ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయేమో తెలియని పరిస్థితి నెలకొంది.!

**ప్రజల తీరు మారాలి.. ప్రశ్నించే ధోరణి అలవర్చుకోవాలి..!**

ప్రభుత్వ కార్యాలయంలో ఉచితంగా సేవలు పొందే హక్కు ప్రతి ఒక్క పౌరుడికి ఉంటుంది. ఆ సేవను డబ్బుతో కొనాలనే ఆలోచనను విడనాడాలి.ఏ పని ఏ అధికారితో అవుతుందో అన్న స్పష్టతను కలిగి ఉండాలి. అధికారుల మీద మీద పడి పని చేయించుకునే బదులు... ప్రతి ఒక్కరు ప్రశ్నించే వైఖరి అవలంబించుకోవాలి. సంబంధిత శాఖల అధికారులు పనిచేయకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేసే ధోరణి ఉండాలి. కాలయాపనకు చేస్తూ ఉంటే కాలయాపన ఎందుకు జరుగుతుందో లిఖితపూర్వకంగా అధికారుల చేతరాయించుకోవాలి. డబ్బుల కోసం ఇబ్బందులకు గురి చేస్తే అవసరమైతే ఏసీబీ అధికారులను ఆశ్రయించాలి. ప్రజా సేవ కోసం విధులను నిబద్ధతతో నిర్వర్తించే అధికారులు అసలు విషయాన్నీ మర్చిపోకూడదు. కొందరు అధికారులైతే ఏకంగా చట్టంలో ఉన్న లొసగులను ఆసరాగా చేసుకుని,అధికారులకు ఉన్న అనుకూలతలను ఉపయోగించుకొని కోర్టులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారంటే పరిస్థితిని మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు.! ఏదిఏమైనాప్పటికీ ప్రజా పాలనలో.. అధికారుల వ్యవహార శైలిలో.. ప్రజల్లో సానుకూలమైన మార్పు వచ్చినప్పుడే గాంధీజీ కలలుగన్న స్వాతంత్రం ప్రతిఫలాలు సిద్ధిస్తాయని ఆశిద్దాం.

# రెసోనెన్స్ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ





**ఎల్బీనగర్,ఆగస్ట్ 15(ప్రజావినికిడి)**

వనస్థలిపురం ఆటో నగర్ లోని రేసోనెన్స్ స్కూల్ లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో మాజి సీబీఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులదేశ భక్తి గీతాలతోఆట పాటలతో అలరించారు. స్వాతంత్ర్య సమర యోధుల యొక్క త్యాగాలను మహనీయుల పోరాట పటిమను జెడి లక్ష్మీనారాయణ విద్యార్థులకు వివరించారు.

క్రమశిక్షణ న్యాయకత్వ లక్షణాలు,సమాజం పట్ల బాధ్యత ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా ఆత్మవిశ్వాసంతో కూడిన బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని అన్నారు. నేటి యువత,విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వారి ఆశయాలను దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకివాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్క విద్యార్థి ఏదైనా ఒక నిర్ణయం తీసుకొని ముందుకు వెళ్ళాలి. చెట్లు నాటడం,ఇతరులకు సహాయం చేయడంను అలవాటు చేసుకోవాలి.తల్లి తండ్రులు పిల్లలతో కలిసి సమయం గడపడానికి నిర్ణయం తీసుకోవాలి. సమాజంలో ప్రతి ఒక్కరు రైతులను జవాన్ లను శాస్త్రవేత్తలను గౌరవించాలి.ఎదో ఒకరోజు రిసోనెన్స్ స్కూల్ కు చీఫ్ గెస్ట్ గా రావాలని,విద్యార్థుల సంతకాలు ఆటో గ్రాఫులుగా మారాలని ప్రతి ఒక్క విద్యార్థి గోల్ పెట్టుకోవాలన్నారు.విద్యార్థులు జంక్ ఫుడ్ కు స్మార్ట్ ఫోన్ కు దూరంగా ఉండాలన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చంద్రరావు, యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నాగోల్,(ప్రజావినికిడి):**జైపూరి కాలనీ సిపిఐ పార్టీ సెక్రటరీ మహమ్మద్ బషీర్ అలీ మాట్లాడుతూ, భారతదేశానికి బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, నేడు భారత కమ్యూనిస్ట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయిమన జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ జెండా వందనం చేసి,దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుక మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామంటే దానికి కారణం ఎందరో మహనీయుల త్యాగమే. వారి ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది" అని యువతకు పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతలను కాపాడుతూ భావి భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆర్ రాజేందర్,శ్రీధర్ రెడ్డి,బి.అశోక్, గౌడ్ కాలనీ మాజీ సెక్రటరీ శ్యాముల యాదగిరి,శ్రీశైలం యాదవ్ ప్రముఖులు తదితరులు పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు.దేశభక్తిని చాటేలా వివిధ వేడుకలు ముగిశాయి.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం

### జాతీయ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు





**షాదనగర్,(ప్రజావినికిడి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వాడవాడను త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు హాజరై జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీర్లపల్లి శంకర్,అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బస్వం,ఎంపీడీఒ కార్యాలయంలో ఎంపీడీఒ శ్రీకాంత్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగయ్య,ఆర్డీఒ కార్యాలయంలో ఆర్టీఒ సరిత, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ లక్ష్మీనారాయణ,పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ సీతారాం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యేలు కిష్టయ్య,ప్రతాప్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ బస్వం వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణరెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,బిజెపి నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, తదితర నాయకులు పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలకు స్మరించుకున్నారు

# మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలి..

## షాద్ నగర్ డీసీపీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ -పాల్గొన్న డీసీపీ శిరీష

### షాద్ నగర్ లో ఘనంగా 80 వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు..






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఎందరో మహనీయుల పోరాటాల ద్వారా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటీష్ వారితో పోరాడి మనకు స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చారని,దాని ఫలితమే ఇప్పుడు మనం సంతోషంగా జీవించ గలుగుతున్నామని షాద్ నగర్ డీసీపీ శిరీష అన్నారు. స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని డీసీపీ కార్యాలయంలో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ శిరీష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు కష్టపడి తమ లక్ష్యాలను చేరుకొని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి పోలీసులు సహకరించి వారి సమస్యలను తీర్చుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ సీతారామ్, రూరల్ సీఐ శ్రీనివాస్. కేశంపేట సీఐ నరహరి. నందిగామ సిఐ వీరబాబు. కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి. ఎస్సైలు రవీంద్ర నాయక్. విజయ్ కుమార్. ప్రణయ్. ఏ సైలు సిబ్బంది తదితరులున్నారు.

## మహిళా భవన్‌లో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**నాగోల్,(ప్రజావినికిడి):**
జైపూరి కాలనీ మహిళా భవన్ లో శనివారం రోజు 80వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలను చంద్రశేఖర్ ఆజాద్,శ్యామల యాదగిరి,జి. రాజు,మల్లయ్య, బషీర్,రాజేందర్, అశోక్ గౌడ్,మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ ఆర్గనైజర్ నాగభూషన్ని లక్ష్మీప్రసన్న, శ్యామల పద్మ, ఎం పద్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు







**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
దేశభక్తిని చాటిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్ల మధ్య జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జాతీయ పతాకావిష్కరణ అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు,అధికారులు, సిబ్బంది, ప్రజలను కలుసుకుని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్,సంక్షేమ శాఖలు,పౌర సరఫరాలు,వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసీడీఎస్ తదితర శాఖలకు సంబంధించిన శకటాలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు తిలకించారు.

అనంతరం పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలను అధికారులు మంత్రికి వివరించారు.

**ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు**

జిల్లా పరిపాలనలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, సిబ్బందికి,జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ వై. నితిన్,ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఈ సందర్భంగా



ప్రశంసాపత్రాలు అందజేశారు.

**స్వయం సహాయక సంఘాలకు భారీగా ఆర్థిక సహాయం**

మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంలో భాగంగా గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు రూ. 261.52 కోట్లు విలువైన చెక్కులను అందజేశారు. అదేవిధంగా మెప్మా పరిధిలోని పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ. 18.78 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు.

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబ, సామాజిక,ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించేలా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు.

దేశభక్తిని చాటిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి,జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కేజీబీవీ మహేశ్వరం, ఏవీఎన్ ఇంటర్నేషనల్ స్కూల్,టీఎస్ మోడల్ స్కూల్ నేదునూర్,వివేక విద్యా భారతి ఆమనగల్, జడ్‌పీహెచ్‌ఎస్ తుక్కుగూడ తదితర విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. ప్రదర్శనలు ముగిసిన అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి,కాలే యాదయ్య,జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి,చంద్రా రెడ్డి,శంషాబాద్ డీసీపీ బి.రాజేష్, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, కలెక్టరేట్ ఏఓ సునీల్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఓటిటి బాటపట్టిన చెన్నై లవ్ స్టోరీ



కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ ప్రధానపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ' ఓటిటి బాట పట్టింది. రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి యూత్‌కు కనెక్ట్ అయింది. ఇప్పుడీ ప్రేమకథ ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. సోనీలివ్ వేదికగా ఆగస్టు 21 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు సంస్థ అధికారికంగా తెలిపింది. కథేంటంటే..: నివి (శ్రీ గౌరీ ప్రియ) తను ప్రేమించిన అబ్బాయి అజయ్ (త్రిగుణ్)తో కలిసి పెళ్లికి సిద్ధమవుతుంది. కానీ, తీరా ముహూర్త సమయానికి పెళ్లి పీటలెక్కాల్సిన ఆ కుర్రాడు తాను మరో అమ్మాయిని ప్రేమించానని చెప్పి.. బ్రేకప్ చెప్పి వెళ్లిపోతాడు. ఆమెని ఆ బాధ నుంచి బయట పడేసేందుకు మిత్రులు చెన్నైకి తీసుకెళ్లినా ఏ మార్పూ రాదు. పైగా ప్రేమ విఫలమైన బాధలో దేవదాసులా మందుకు బానిసవుతుంది. అలాంటి సమయంలో ఆమె ఉంటున్న ఇంట్లోకి స్టీవెన్ శంకర్ (కిరణ్ అబ్బవరం) అడుగు పెడతాడు. అతనొక అనాథ. దర్శకుడవ్వాలన్న ఆశతో చెన్నైలోకి అడుగు పెట్టిన అతనికి.. నివి ఫ్రెండ్స్ గ్యాంగే ఆశ్రయమిస్తారు. మొదట్లో స్టీవెన్ చేసే పనులు నివికి చిరాకు తెప్పించినా.. క్రమంగా అతని మాటలు, చేతలు తనలో మార్పు తెస్తాయి. ఈ క్రమంలోనే బ్రేకప్ బాధ నుంచి బయటపడి.. స్టీవెన్‌కి దగ్గరవుతుంది. మళ్లీ ఆమెలో ప్రేమ చిగురిస్తుంది. మరి ఆ తర్వాత వాళ్లిద్దరి ప్రయాణం ఎలా సాగిందనేది కథ.

# డిసి సక్సెస్‌తో మైత్రీమూవీ మేకర్స్ విజయోత్సవ వేడుక



టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డిసి' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుని దూసుకుపోతోంది. ఈ సినిమా సాధించిన సంచలన విజయంతో చిత్ర పరిశ్రమలో ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే ఈ సినిమా సాధించిన సక్సెస్ నేపథ్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'ఎఎ23' టీమ్ మరియు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. 'డిసి' మూవీ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఘనంగా వేడుకలు నిర్వహించింది. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన ప్రత్యేక ఫొటోలను మైత్రి మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. 'డిసి చిత్రానికి అఖండ విజయం అందించినందుకు అభినందనలు లోకేష్ కనగరాజ్. ఇప్పుడు ఎఎ23 వంతు! అంటూ మైత్రీ రాసుకోచ్చింది. ప్రస్తుతం డీసీ సక్సెస్ మూడ్‌లో ఉన్న లోకీ త్వరలోనే 'ఎఎ23' ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నాడు.

-----

# విజయ్ రణబాలి నుంచి పోస్టర్ విడుదల




స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం 1854-1878 కాలంలో రాయలసీమ నేపథ్యంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగే చారిత్రక పోరాటం ఆధారంగా రూపుదిద్దుకుంటోంది. 'మరపురాని చరిత్రలోని అత్యంత సాహసోపేతమైన అధ్యాయం అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ హైలైట్ అవుతోంది. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ రక్తం, మట్టితో కూడిన యుద్ధ వీరుడి రూపంలో కనిపిస్తున్నారు. ఆయన పొడవుగా ఉన్న జుట్టు, మీసం, ఒంటిపై గాయాలు ఈ పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి. జాతీయ జెండా ఆయన భుజంపై ఒక యోధుడి కవచంలా కప్పబడి ఉంది. దీనికి ఉన్న రక్తపు మరకలు స్వాతంత్ర్య పోరాటంలోని త్యాగాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇక ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో విజయ్ సరసన రష్మిక మందన్న నటిస్తుండగా, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సైరాబాను ఫస్ట్ లుక్ విడుదల

హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త తెలుగు చిత్రం 'సైరాబాను' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నేడు, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆఫీషియల్ గా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో ఆది సాయికుమార్ సరసన 'మసూద' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. హాస్య మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత రాజేష్ దండా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, ఈ చిత్రం ద్వారా ఫణి కృష్ణ సిరికి దర్శకుడిగా తెలుగు చిత్రసీమకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా విభిన్న సంస్కృతుల నేపథ్యంలో సాగే ఒక పవర్‌ఫుల్ అండ్ వైబ్రెంట్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోంది. ఔట్ అండ్ ఔట్ కామెడీ, ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర స్వరాలను అందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటించనుంది. అయితే పోస్టర్‌లోని నేపథ్యం కథను మరింత ఆసక్తికరంగా మారుస్తోంది. ఒకవైపు హిందూ దేవాలయం, మరోవైపు ఇస్లామిక్ శైలిలో నిర్మించిన కట్టడం రెండు విభిన్న ప్రపంచాలను ఒకే ఫ్రేమ్‌లో నిలబెట్టినట్లుగా అనిపిస్తోంది. మధ్యలో ఎగురుతున్న తెల్ల పావురాలు శాంతి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తూ పోస్టర్ లుక్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో హీరో ఆది సాయికుమార్ పక్కా తెలుగు సాంప్రదాయాలు, పద్ధతులు ఉన్న కుటుంబానికి చెందిన యువకుడిగా నటిస్తున్నారు. అలాగే, హీరోయిన్ బాంధవి శ్రీధర్ ఆధునిక ఆలోచనలు ఉన్న ముస్లిం యువతి (సైరాబాను) పాత్రలో కనిపిస్తున్నారు. వేర్వేరు నేపథ్యాలు, ఆచారాలు ఉన్న ఈ ఇద్దరి మధ్య ప్రేమ ఎలా చిగురించింది, వారి ప్రేమను గెలిపించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడ్డారు అనేదే ఈ సినిమా కథాంశంగా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు ఫణి కృష్ణ సిరికి ఈ ప్రేమకథను ఎమోషనల్‌గానే కాకుండా, రెండు కుటుంబాల మధ్య జరిగే ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా కూడా తెరకెక్కిస్తున్నారు.

---------




# సంక్రాంతి బరిలో సాయి తేజ్...

## 'సంబరాల ఏటి గట్టు' రిలీజ్ డేట్ ఇదే!

సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్ కథానాయకుడిగా, రోహిత్ కేపీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'సంబరాల ఏటి గట్టు' (ఎస్+) విడుదల తేదీని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు శనివారం వెల్లడించింది. ఈ ప్రకటనతో మెగా అభిమానుల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా సాయి దుర్గా తేజ్ తన ఎక్స్ ఖాతా ద్వారా స్పందిస్తూ, "సంక్రాంతికి కలుద్దాం... #SYGonJan12th #SambaraluForSankranthi»» అని పేర్కొంటూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. తేజ్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో, సుమారు రూ.125 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటం విశేషం. బ్లాక్‌బస్టర్ చిత్రం 'హనుమాన్' తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

'సంబరాల ఏటి గట్టు' చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో సాయి దుర్గా తేజ్ సరసన ప్రముఖ నటి ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తున్నారు. జగపతి బాబు, శ్రీకాంత్, సాయి కుమార్, అనన్య నాగళ్ల, రవి కృష్ణ వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లోనే జాతీయ అవార్డు గ్రహీత పీటర్ హెయిన్ నేతృత్వంలో ఒక భారీ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఈ సినిమాలో తేజ్ ఒక ప్రముఖ బాలీవుడ్ సూపర్‌స్టార్‌తో తలపడనున్నారని, ఆయన శక్తివంతమైన ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఈ పాత్ర కోసం సాయి దుర్గా తేజ్ గత రెండేళ్లుగా శారీరకంగా, మానసికంగా తీవ్రంగా శ్రమిస్తున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాల కోసం గ్రాఫిక్స్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. 'సంబరాల ఏటి గట్టు' చిత్రానికి వెట్రి పళనిస్వామి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానున్న ఈ యాక్షన్ డ్రామా, భారతీయ చిత్ర పరిశ్రమలో ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.




# కట్టలు తెంచుకున్న రోమాన్స్ ..హుషారు పిట్టలు !

యువతరమే లక్ష్యంగా తీర్చిదిద్దిన తాజా చిత్రం 'హుషారు పిట్టలు'. ఏషియన్ సురేశ్ ఫిల్మ్స్ లాంటి పెద్ద సంస్థ దీన్ని స్వయంగా విడుదల చేస్తుండటం.. ప్రేక్షకుల దృష్టి ఈ సినిమాపై పడింది. రవి (అన్ష్) టాపర్. టెన్త్‌లో స్కూల్ ఫస్ట్. చదువు తప్ప మరో ధ్యాస లేని ఆ కుర్రాడిని.. ఊళ్లోని బాలు గ్యాంగ్ అశ్లీల వీడియోలు చూపించి చెడగొడుతుంది. దీంతో పుస్తకాల్ని పక్కకు పెట్టేసి అమ్మాయిల్ని పడేసే పనిలో పడతాడు. ఈ క్రమంలోనే అదే ఊరిలో ఉండే చిట్టి (వాసవి గణెళిశన్)ని ఇష్టపడతాడు. అప్పటికే అతనిపై ఆకర్షణతో ఉన్న ఆమె కూడా అతడికి దగ్గరవుతుంది. పరిపక్వత లేని ఆ వయసులో వాళ్లిద్దరూ హద్దులు దాటేస్తారు. ఓరోజు అలా కలిసి ఉండగా తల్లిదండ్రులకు దొరికిపోతారు. మరి ఆ తర్వాత ఏమైంది? తమ పిల్లల్ని అలా చూడకూడని స్థితిలో చూసిన ఆ తల్లిదండ్రులు ఏమైపోయారు? ఆ బాధని గుండెల్లో దాచుకుని ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు? ఓవైపు అమ్మానాన్నల వ్యతిరేకతను.. సమాజం నుంచి ఎదురయ్యే ఛీత్కారాలను ఎదుర్కొంటూ ఆ జంట తమ ప్రేమ కోసం ఏం చేశారు? దాని వల్ల వాళ్ల జీవితాల్లో చోటు చేసుకున్న పరిణామాలేంటి? ఆఖరికి వాళ్లు ఒక్కటయ్యారా.. లేదా? చిన్న వయసులో తెలిసీ తెలియక చేసిన తప్పు వల్ల ఆఖరికి వాళ్ల జీవితాలు ఎలా మారాయి? అన్నది మిగిలిన కథ. ఇది యువతరం లక్ష్యంగా రూపొందిన సినిమా. టీజర్.. ట్రైలర్లతోనే ఈ చిత్ర కంటెంట్ ఏంటి? ఎంత బోల్డ్‌గా ఉంటుందనే దానిపై స్పష్టత




ఇచ్చేశారు. 'బస్ స్టాప్', 'ఈరోజుల్లో..' లాంటి చిత్రాల ఛాయల్లోనే సాగుతుంది. సినిమాలో సింహభాగం అడల్ట్ కంటెంట్‌తో నవ్వులు పంచి.. ఆఖరిలో ఎమోషనల్ టచ్‌తో చిన్న సందేశం ఇచ్చి ప్రేక్షకుల్ని థియేటర్ నుంచి బయటికి పంపుతుంది. ఇది పిల్లలతో పాటు తల్లిదండ్రులు చూడాల్సిన చిత్రమే అయినప్పటికీ.. ఆ అడల్ట్ కంటెంట్‌ని స్వీకరించే సాహసం చేస్తారా అన్నది సందేహమే. నాయకా నాయికల పాత్రల పరిచయం.. ఒకరిపై ఒకరికి ఆకర్షణ.. ఫోన్ ముచ్చట్లు.. హద్దులు దాటి దగ్గరయ్యేందుకు చేసే ప్రయత్నాలు.. కథలో సంఘర్షణని రగిలించేలా ఉంటాయి. అంత వరకు చాటుమాటుగా సాగిన రవి - చిట్టీల వ్యవహారం ఇంటిదాకా చేరడంతో ద్వితీయార్ధం ఆసక్తికరంగా మొదలవుతుంది. కాకపోతే ఆయా సన్నివేశాలన్నీ ఊహలకు అందేలా ఉంటాయి. ఇక ఎప్పుడైతే వీళ్లు రెడ్ హ్యాండెడ్‌గా ఇంట్లో వాళ్లకి దొరికిపోతారో అక్కడి నుంచి కథ సీరియస్ టోన్‌లోకి టర్న్ తీసుకుంటుంది. రవి - చిట్టి తప్పటడుగులు వేయడం వెనకున్న కారణాల్ని బలంగా చెప్పే ప్రయత్నం చేశారు. పిల్లలు ఎదురుగా తల్లిదండ్రులు చేసే పనులు వాళ్ల వ్యక్తిత్వాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి.. అతి గారాబం.. తప్పుడు స్నేహాలు, సెల్ ఫోన్ వాడకం వాళ్లని ఎలా తప్పుడు దారుల్లో నడిచేలా పురిగొల్పుతాయన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. పరిణతి లేని ప్రేమికుల్లా ఆ రెండు పాత్రల్లో అన్ష్, వాసవి సహజమైన నటనతో ఆద్యంతం అలరించారు. రొమాంటిక్ సీన్స్ తో పాటు భావోద్వేగ భరిత సన్నివేశాల్లోనూ మెప్పించారు. ముఖ్యంగా చిట్టి పాత్రలో వాసవి చెప్పే డైలాగ్స్.. శైలు పాత్రని ఇబ్బంది పెడుతూ తను చేసే హంగామా యువతకి బాగా వినోదాన్ని పంచిస్తుంది. కథానాయిక తండ్రి పాత్రలో గోవర్ధన్, హీరో తల్లిదండ్రులుగా సునీత, రమేష్ ఆకట్టుకుంటారు. ఇది తెలిసిన కథే అయినా.. యువతరాన్ని ఆకట్టుకునేలా మలచడంలో దర్శకుడు విజయం సాధించాడు.

# విభిన్న కథతో శ్రీవిష్ణు..

## 'కామ్రేడ్ కళ్యాణ్' విడుదల తేదీ ఫిక్స్

విలక్షణ కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదల తేదీని చిత్రబృందం శనివారం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 9న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు తెలిపింది.

ఈ విషయాన్ని శ్రీవిష్ణు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకున్నారు. "కామ్రేడ్స్! అక్టోబర్ 9న థియేటర్లలో మన 'కామ్రేడ్ కల్యాణ్'తో 'లాల్ సలాం' చెబుదాం" అంటూ విడుదల తేదీ పోస్టర్‌ను షేర్ చేశారు. జనక్‌రామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ రచయిత కోన వెంకట్ సమర్పిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి పతాకంపై వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మిస్తున్నారు. 1992 నాటి ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా కథ సాగనుంది. శ్రీవిష్ణు, మహిమా నంబియార్‌తో పాటు సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్, మలయాళ నటుడు షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఇప్పటికే 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా నుంచి జూన్‌లో విడుదలైన 'ఒరియా పిల్ల' పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఈ గీతాన్ని సిద్ శ్రీరామ్ ఆలపించగా, భాస్కరభట్ల సాహిత్యం అందించారు. ఈ చిత్రానికి సాయిశ్రీరామ్ సినిమాటోగ్రఫీ, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613